ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తావిభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 25.09.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోవడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బిఎస్ఎఫ్ ఐ పేరుతో ముఖ్యమంత్రి ఈరోజు కొత్త నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ప్రారంభించారు.
2. ఉమ్మడి మహబూబా బాద్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేసి 12 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందిస్తామని రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.
3. ఒక వర్గాన్ని ముఖ్యంగా స్త్రీలను బాధించే రీతిలో ఉండే వ్యాఖ్యలు చేయవద్దని సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు సూచించింది.
4. ఈ నెల 28వ తేదీన సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళామహోత్సవాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారు.

REVANTH : బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్, బిఎఫ్ఎస్ఐ, పై దృష్టి సారిస్తూ ఒక కొత్త నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ లోని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యంగా గత దశాబ్ద కాలం నుంచి పెరుగుతున్న నిరుద్యోగం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఎంతో మందికి ఎంత ప్రయత్నించినా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్యను ప్రజా ప్రభుత్వం తీవ్రంగా తీసుకుందని అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ప్రభుత్వ ఉద్యగాలు అందించామని చెప్పారు. ఉద్యోగం లభించకపోవడానికి పట్టభద్రులు, పరిశ్రమ అంశాల మధ్య నైపుణ్య కొరతే సమస్యగా ఉందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం పరిశ్రమలకు అవసరమైన రీతిలో నైపుణ్యం అందించేందుకు తగిన కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగం ఈ నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి నిధులు, మద్దతు ఇస్తున్నందుకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

PN

UTTAM : రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు ఉమ్మడి మహబూబా బాద్ జిల్లాను సందర్శించి వివిధ సాగునీటి ప్రాజెక్టులను పురోగతిని

సమీక్షించారు. ఆయన వెంట రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, సీనియర్ అధికారులు ఉన్నారు. ముఖ్యమైన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. పాలమూరు, రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని ఈ ప్రాజెక్టుల ద్వారా ఉమ్మడి జిల్లాల్లో 12 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురావడం జరుగుతుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

STRINGER/MBBN

SC JUDGES:

న్యాయమూర్తులు ముఖ్యంగా స్త్రీ గురించి చేసే అనాధారిత వ్యాఖ్యానాలకు తప్పుడు అర్థాలను ఆపాదించే ప్రమాదం ఉందని , కనుక జాగ్రత్తగా ఉండాలని సుప్రీంకోర్టు చెప్పింది. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి ఒక విచారణ సమయంలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు వైరల్ కావడం పై దాఖలైన సుమోటో కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డిపై చంద్రచూఢ్, న్యాయమూర్తులు సంజీవ్ కన్నా, బిఆర్ గవాయి, సూర్యకాంత్, రుషికేష్ రాయల్ తో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతూ ఈ వ్యాఖ్యలు చేసింది. న్యాయమూర్తులు విచారణ సమయంలో ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియా యుగంలో వ్యాఖ్యానించే విషయంలో సంయమనం పాటించాలని కోరారు. ఒక లింగం, ఒక సమాజానికి ఉద్దేశించి న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలను కోర్టు వ్యతిరేకించిందని పేర్కొన్నారు.

NSD

KTR: హైదరాబాద్ లో 94 శాతం మురుగునీటి శుద్ధి వ్యవస్థ ఉండగా... కొత్తగా మూసీనది శుద్ధి ప్రాజెక్టు అవసరం ఎక్కడ ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు ప్రశ్నించారు. 100 శాతం మురుగునీటి శుద్ధి లక్ష్యాన్ని సాధించే ట్రీట్మెంట్ ప్లాంట్ ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కూకట్ పల్లిలోని ఫతేనగర్ మురుగునీటి శుద్ధి ప్రక్రియ కేంద్రం ఏర్పాటు పనుల పురోగతిని పరిశీలించేందుకు ఆయన పార్టీ బృందంతో కలిసి ఫతేనగర్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తారకరామారావు మాట్లాడుతూ... ఒక లక్షా 50 వేల కోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టుకు ఖర్చు పెడుతున్నట్లు ప్రభుత్వం, మంత్రులు చెప్పడం శోచనీయమని ఆయన విమర్శించారు. PN

జగిత్యాల జిల్లా -

సంకేత భాష పై దివ్యాంగులు పట్టు సాధిస్తే - నైపుణ్యం సంపాదించుకొని వివిధ రంగాల్లో ఉన్నత శిఖరాలను అందుకునే అవకాశం లభిస్తుందని జగిత్యాల జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. జిల్లాలో అంతర్జాతీయ సంకేత భాషా వారోత్సవాలను పురస్కరించుకొని డాక్టర్ శ్రీనివాస్ ఆకాశవాణితో మాట్లాడుతూ

సౌండ్ బైట్ - mp3 sir pls check .....డా. శ్రీనివాస్ ....... ఉప వైద్యాధికారి

జగిత్యాల జిల్లా పి టి సి

నీతి ఆయోగ్

నీతిఆయోగ్ ఆస్పిరేషనల్ మండలంలో భాగంగా ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో సంపూర్ణత అభియాన్ కార్యక్రమం కింద రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేశారు. గుండాల మండలంలో ఇప్పటివరకు 90శాతం మట్టి నమూనాలు సేకరించి వాటికి సంబంధించిన ఫలితాలను రైతులకు సాయల్ హెల్త్ కార్డు రూపంలో అందజేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

పిటిసి

మూసీ ప్రక్షాళన

మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం చర్యలు చేపట్టినందున మూసి పరివాహాక ప్రాంతంలోని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించేందుకు వివరాలు సేకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి తహసీల్దార్లను ఆదేశించారు. కలెక్టర్ సమావేశ మందిరంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్దార్లు, రెవెన్యూ ఇనిస్పెక్టర్లు, సర్వేయర్లు తదితరులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న అర్హులైన పేదలందరికీ పునరావాసం కల్పించాలన్నారు. పిటిసి

జనగామ

జనగామ జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ఆధ్వర్యంలో గంగోత్రి సంఘం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఈరోజు జిల్లా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య ప్రారంభించారు.మహిళలు వ్యాపార రంగాలలో రాణిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించి తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఎంపీ కోరారు..జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ వివిధ విభాగలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పిటిసి

స్వచ్ఛత హీ సేవ

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు విశ్వవిద్యాలయంలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.. యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ NSS విద్యార్థులు యూనివర్సిటీ ప్రాంగణంలో స్వచ్ఛత పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు.. ఈ సందర్భంగా విద్యార్థులు అధ్యాపకులు చెత్త సేకరించారు.. యూనివర్సిటీలో విద్యార్థులు ప్లాస్టిక్ ను వినియోగించరాదని ప్రతిజ్ఞ చేశారు.. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ ప్రవీణ తదితరులు పాల్గొన్నారు..

KALA MAHOTSAM:

హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో ఈ నెల 28వ తేదీన భారతీయ కళామహోత్సవంను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారు. అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాయ, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర ఈ ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలపై ఈ మహోత్సవం ప్రధానంగా దృష్టి సారిస్తోంది. ఈశాన్య రాష్ట్రాల వైవిధ్య భరిత కళారూపాలను బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ప్రదర్శిస్తారనీ, రాష్ట్రపతి భవన్ ఓఎస్డి స్వాతి సాహీ ఈరోజు హైదరాబాద్ లో మీడియాకు తెలిపారు. విభిన్న సాంస్కృతిక కళారూపాల మేళవింపుతో ఈ కళామహోత్సవం జరుగుతుందని స్వాతి ఆకాశవాణికితెలుపుతూ...

... బైట్....

ఈశాన్య రాష్ట్రాల చేనేత హస్తకళ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బ్రిగేడియర్ ఆర్ కె సింగ్ ఆకాశ వాణితో మాట్లాడుతూ... నాలుగు వందల మంది కళాకారులు ఈ మహోత్సవంలో పాల్గొంటారని అన్నారు.

.. బైట్..

కాగా.. రాష్ట్రపతి 28 వ తేదీ నల్సార్ విశ్వవిద్యాలయం 21 వ కాన్వకేషల్ లో పాల్గొంటారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాజే, నల్సార్ విశ్వవిద్యాలయం చాన్సలర్ గా కాన్వకేషన్ కు అధ్యక్షత వహిస్తారు. MSL

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 25th SEPT, 2024**

**SDP:HR** **PAGE NO: 01**

**<u>REVANTH:</u>** Chief Minister Revanth Reddy launched a new skill development program focusing on Banking, Financial Services, and Insurance (BFSI) at